



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
సోమవారం | 23 జూన్ 2025
పేజీలు 8

## అధికారుల సేవలు
# అన్నమయ్యకా...అన్నమాచార్యకా?



### ఈ ఒక్క ఫొటో చూస్తే చాలు

తాళ్లపాక చెరువు మొత్తం మూడు భాగాలుగా 170 ఎకరాలకు పైనే ఉంటుంది. చెరువు మొత్తం ఏడు సర్వే నెంబర్లలో ఉంది. 1062లో 114 ఎకరాలు, 1079లో 43, 1108లో 11 ఎకరాలు. ఇది కాకుండా 1085, 1082, 1080 సర్వే నెంబర్లలో కూడా ఆరేడు ఎకరాలు చెరువు ఉంటుంది. ఇదే నెంబర్ల లో చెరువుపోనూ ఉన్న 33 ఎకరాలు కూడా చెరువు తొట్టేనని పాత రికార్డులను బట్టి అర్థమవుతోంది. అయితే ఇప్పటి రికార్డుల ప్రకారం 1080, 1082లోని 20 ఎకరాలు చెరువుతొట్టిగానే చూపిస్తోంది. కానీ 1085 మాత్రం కాలేజీ స్థలమై పోయింది. రికార్డుల్లో ఎలా ఉన్నా ఈ మొత్తం భూమి కాలేజోళ్ల కబ్జాలోనే ఉండిపోయింది. ఈ విషయం తెలియాలంటే క్షేత్రస్థాయి పరిశీలన మిగతా 2లో

- సీఎం కన్నా, పీఎం కన్నా "అన్నమాచార్య"కే అధిక ప్రాధాన్యత
- కబ్జాలపై కంప్లయింట్ చేసినోళ్లపై తప్పుడు కేసు
- తాళ్లపాక చెరువు ఆక్రమణల తొలగింపుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తప్పుడు రిపోర్టుత
- ఫిర్యాదుదారునికి డొంక తిరుగుడు ఎండార్స్మెంటు
- అన్నమయ్య జిల్లా చరిత్రలో అవమానకర పేజీలు


యూనివర్సిటీ ఏరియల్ వ్యూ)

కొద్ది నెలలుగా అన్నమయ్య జిల్లాలో అధికారుల వైఖరి జిల్లా చరిత్రలో అవమానకర పేజీలకు చోటిచ్చింది. ఒక చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రాంత మైన తాళ్లపాక విషయంలో అన్నమయ్య ఆనవాళ్లను పరిరక్షిం చడానికి శాయశక్తులా కృషి చేయాల్సిన ఆ అధికారులు అన్నమయ్య బాల్యంతో ముడిపడి ఉన్న ఆ ఊరి చెరువును కబ్జాచేసిన ఒక విద్యాసంస్థ యాజమాన్యానికి తొత్తులా పని చేస్తూ ఉండటం వల్ల ఈ దుస్థితి ఏర్పడింది. 2లో

## బీసీలకు సొంత ఇళ్లు టీడీపీ

**-కార్పెంటర్లకు అండగా ఉంటాం**

**-కార్పెంటర్ల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చమర్తి**

**రాజంపేట,మేజర్ న్యూస్:** బీసీలకు సొంత ఇల్లు తెలుగుదేశం పార్టీ అని, అటువంటి బీసీ లకు కష్టం వస్తే ఆదుకునే విషయంలో పార్టీ అధిష్టానంతో పాటు నాయకులు కార్యకర్తలు కూడా ఎల్లప్పుడూ అండగా ఉంటారని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. ఆదివారం రాజంపేట నియోజకవర్గం శ్రీవీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం నందు జరిగిన మిగతా 2లో



## కోదండ రామ సన్నిధిలో మట్టి మాఫియా

**-ఇష్టారాజ్యంగా చెరువులో మట్టి తవ్వకాలు,,,**

**-చోద్యం చూస్తున్న అధికారులు,,**

**-రోజు రోజుకి రూపురేఖలు కోల్పోతున్న ఒంటిమిట్ట చెరువు**

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** కొందండ రాముని సాక్షిగా ఆయన సన్నిధిలోనే ఇష్టారాజ్యంగా మట్టి దోపిడి కొనసాగుతుంది. జాతీయ రహదారి ఆనుకొని ఈ చెరువు ఉండడంతో అక్రమార్కులకు ఆదాయవనరుగా మారిపోయింది. మండల కేంద్రమైన ఒంటిమిట్ట లోనే ఉన్న చెరువు రూపురేఖలు రోజు రోజుకి మారిపోతున్నాయి. ఒంటిమిట్ట అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతుంటే ఎటువంటి అనుమతులు లేకుండా ఆదివారం అయితే చాలు మట్టి మాఫియా రెచ్చిపోతూ ఇష్టం వచ్చినట్లు తవ్వేసి టిప్పర్లతో, జెసిబిలతో మట్టిని అక్రమ రవాణా చేస్తూ బాగానే వెనకేసుకుంటున్నారు.

**చోద్యం చూస్తున్న అధికారులు**

అనుమతులు లేకుండా పట్టపగలు ఇష్టారాజ్యంగా మట్టి అక్రమ రవాణా జరుగుతున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. అక్రమార్కులకు అధికారులపై ఎంత నమ్మకం అంటే ఆదివారం ఏమి చేసిన ఎవరు రారానే ధైర్యం భరోసా ఉంది. ఎందుకంటే సంబంధిత అధికారులు ఎవ్వరూ స్థానికంగా ఉండరు అనేది అందరికీ తెలిసిన విషయమే. ఇదే అదనుగా మట్టి మాఫియా రెచ్చిపోతుంది. ఎందుకంటే ఆదివారం అధికారులు అందుబాటులో ఉండరు కాబట్టి,ఒక వేళ ఎవరైనా పిర్యాదు చేసినా పట్టించుకోరు కాబట్టి ఆదివారం అయితే చాలా మట్టి అక్రమ రవాణా జోరుగా కొనసాగుతుంది. మరి భగవంతుని సన్నిధిలో కూడా అక్రమ రవాణా జారుతుంటే ఇంక అధికారుల పాత్ర ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

**అడ్డగోలు అనుమతులు,,,**

ఇరిగేషన్ అధికారులకు మట్టి కోసం దరఖాస్తు చేసుకుంటే అనుమతులు ఇస్తారు. కానీ వారు మిగతా 2లో



# చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పంచాయతీ చంద్రాయిని చెరువు కట్టపై వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో చెట్లవారిపల్లి సురేందర్ రెడ్డి, సుభాషిని దంపతులు సారథ్యంలో ఆలయ పూజారి కాలా నారాయణస్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి ఆదివారం పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించారు. ఉదయం చౌడేశ్వరి దేవి అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోణం సమర్పించి పూజలు నిర్వహించారు. పూజారి నారాయణస్వామి అమ్మవారి ప్రత్యేక శ్లోకాలు, పద్యాలు, ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి మధు నాయుడు, పెద్దప్పల్ల, ఎమ్మార్పీఎస్ వేటా మల్లికార్జున, మల్లికార్జున నాయుడు, గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.

# కోదండ రామ సన్నిధిలో మట్టి మాఫియా

**(మొదటి పేజీ తరువాయి)**ఇచ్చే అనుమతులకు ఇక్కడ రవాణాచేసే మట్టికి ఎక్కడా పొంతన ఉండదు. రెండు రోజులు పర్మిషన్ ఇచ్చి పొలాలకు మట్టి రవాణాకు అనుమతి తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా అనుమతులకు మించి అడ్డగోలుగా చెరువులను తవ్వేస్తున్న అధికారులకు మాత్రం ఏమిపట్టడం లేదు.మరి అధికారులు అంత ప్రేమ చూపిస్తున్నారు అంటే మరి అధికారులకు అక్రమ రవాణా చేస్తున్న వారికి ఉన్న అన్యోన్య బంధం ఏమిటో తెలియదు గానీ చెరువులు మాత్రం మట్టి మాఫియా దెబ్బతో ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని పలువురు తెలియజేస్తున్నారు.

# బీసీలకు సొంత ఇల్లు టీడీపీ



**(మొదటి పేజీ తరువాయి)**కార్పెంటర్ల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఘన స్వాగతం పలికి వారిని దుశ్శాలువ కప్పి సన్మానించడం జరిగినది. అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కార్పెంటర్ల సమస్యలు చమర్తి దృష్టికి వారు తీసుకు రాగా అందుకు చమర్తి సానుకూలంగా స్పందించి వారి సమస్యలను, ఇంటి పట్టాలు, ఇండ్లు లాంటి మౌలిక వసతులు కల్పించాలనే వారి కోరిక మేరకు వారికి తగిన న్యాయం చేస్తానని తెలిపారు.అంతేకాకుండా బీసీలు పార్టీకి వెన్నుముక లాంటి వారని,అలాంటి వారికి పార్టీ తో పాటు తాను కూడా అండగా ఉంటానని,తనకు తెలిసిన రాజకీయం పార్టీ మద్దతుదారులకు అండగా ఉండడమే అని, ఏ సమయంలో అయినా తాను కార్పెంటర్లకు అండగా ఉంటానని తెలిపారు మరియు వారి భద్రతకు,భవిష్యత్తు కు భరోసా కల్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, రాజంపేట టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కొల్లిరెడ్డయ్య నాయుడు, కార్పెంటర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వడ్ల అంజిబాబు, ఆచారి, ఉపాధ్యక్షులు సాంబ శ్రీనివాసులు, సెక్రటరీ మనీ ఆచారి, ట్రెజరర్ చంద్ర ఆచారి, జాయింట్ సెక్రెటరీ చంద్రమౌళి ఆచారి, సుబ్రహ్మణ్యం నాయుడు,మరియు వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొనడం జరిగినది.

# అధికారుల సేవలు అన్నమయ్యకా.. అన్నమాచార్యకా?

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:**

తాళ్లపాక చెరువులోనో, చెరువు ఆనుకునో కాలేజీ కట్టి చెరువును కబ్జా చేశారనే విషయం పరిసర ప్రాంతాల వారికి, సంబంధిత అధికారులకు అందరికీ తెలుసు. అయినప్పటికీ ఏ ఒక్కరూ ఎలుగెత్తి అడగలేదు. అడగాలని ప్రయత్నించిన వారి నోళ్లను నయానో, భయానో నొక్కేశారు. అయితే ఆ కాలేజీ యాజమాన్యం గత ఏడాది డీమ్డ్ యూనివర్సిటీ స్థాయి పొందింది. చేసిన కబ్జాలు చాలదన్నట్లు యూనివర్సిటీ అవసరాలకు మరో 20, 30 ఎకరాలు కబ్జా చేసేందుకు పథకం రచించింది. ఈ విషయం తెలుసుకున్న కొందరు జర్నలిస్టులు అన్నమయ్య ఆడిపాడిన చెరువు ఆనవాళ్లు క్రమేణా కనుమరుగైపోయే ప్రమాదాన్ని పసిగట్టి కబ్జాలను వెలుగులోకి తెచ్చారు. తదనంతర పరిణామాలు ఇలా ఉన్నాయి.

2024 అక్టోబరు 23వ తేదీ బుధవారం తొలిసారిగా స్పష్టమైన వివరాలతో "నేటి దినపత్రిక సూర్య" "కాలేజోళ్ల కబంధ హస్తాల్లో తాళ్లపాక చెరువు", "కళాశాలల నుంచి కలల సౌధం దాకా యథేచ్ఛగా కబ్జాలు" అనే శీర్షికలతో రెండు కథనాలు ప్రచురించింది. అక్కడి నుంచి ఆ చెరువు పరిరక్షణ దిశగా అడుగులు పడ్డాయి. పదిమందీ ముందుకొచ్చి చెరువును చెర నుంచి తప్పించాలని తమవంతు ప్రయత్నం చేయడమో, ముందుండి పోరాడే వాళ్లకు సహకారం అందించడమో చేస్తూ వస్తున్నారు. టీడీపీ, బీజేపీ నాయకులు కూడా కబ్జాలు తొలగించాలని డిమాండ్ చేశారు. పత్రికలు ఆ వార్తలతోపాటు కబ్జాలపై కథనాలు కూడా రాశాయి.

**పేరు పెట్టకుండా నోటీసు**

ఈ క్రమంలో గత ఏడాది డిసెంబర్లో తూతూ మంత్రంగా చెరువును సర్వే చేశారు. ఆ సమయంలో బోయినపల్లి గ్రామస్తులు మా స్మశానానికి సరిహద్దులు చూపాలని కోరితే ఇదంతా చెరువేనని, అసలు మీరు శవాలను వేసుకోవడమే తప్పని అన్నారు. దానికి పర్యవసానంగా "నేటి దినపత్రిక సూర్య"లో డిసెంబర్ 23వ తేదీ "చెరువు తొట్టెలో ఫోర్ లేన్ వేసుకోవచ్చా" అంటూ కథనం ప్రచురితమైంది. తూతూ మంత్రంగా చేసిన సర్వేలోనే రోడ్డు చెరువులో ఉందని తేలిపోయి ఉండటంతో తహసీల్దారు ఈ కథనంపై స్పందిస్తూ అదే రోజు ఆ రోడ్డు తీసేయాలని రెండు వారాలు గడువు ఇస్తూ నోటీసులు ఇచ్చేశారు. అయితే అవి ఎవరికిచ్చారో అందులో పేర్కొనలేదు.

**ప్రధానమంత్రికి న్యాయవాది ఫిర్యాదు**

పేరు పెట్టకుండా నోటీసులివ్వడం, రెండు వారాలు గడువు దాటిపోయినా చర్యలు లేకపోవడం చూసి గాలివీడు మండలం పందికుంట గ్రామానికి చెందిన కానాల ఖగేశ్వర్ రెడ్డి అనే న్యాయవాది తాళ్లపాక చెరువు ప్రాశస్త్యాన్ని వివరిస్తూ, దాన్ని సంరక్షించాలని కోరుతూ ఈ ఏడాది జనవరి 13వ తేదీ ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఫిర్యాదు చేశారు.

22వ తేదీ "చెరువు తొట్టెలో ఫోర్ లేన్ ఉంటుందా.. ఊడుతుందా" అనే శీర్షికన "నేటి దినపత్రిక సూర్య"లో మరో కథనం ప్రచురితమైంది. దీంతో తహసీల్దారు ముందు తేదీ వేసి 21వ తేదీనే కాలేజోళ్లకు నోటీసులు ఇచ్చేసినట్లు చూపించారు. ఫిబ్రవరి 5వ తేదీ ఈ నోటీసులపై కాలేజోళ్లు హైకోర్టులో కేసు(రిట్ పిటీషన్) వేసి నాలుగు వారాలపాటు స్టే తెచ్చుకున్నారు.

11వ తేదీ తహసీల్దారు ఫోర్ లేన్ పక్కనున్న ప్రహరీ గోడను కొట్టేయించారు. తూతూ మంత్రంగా కొట్టేశారనే విమర్శలు రావడంతో మరుసటిరోజు మళ్లీ వచ్చి శుభ్రంగా కొట్టిపోయారు.

ఫిబ్రవరి 21వ తేదీ ఒక సీనియర్ జర్నలిస్టు ఆ చెరువు కబ్జాలపై చెన్నైలోని గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేస్తున్నానని, ఆ ట్రిబ్యునల్ నిబంధనల ప్రకారం రెండు నెలల్లో కబ్జాలు ఖాళీ చేయాలని పేర్కొంటూ న్యాయవాది కానాల విజయభాస్కరరెడ్డి ద్వారా అన్నమాచార్య డీమ్డ్ యూనివర్సిటీ ఛాన్సలరుకు, కలెక్టరుకు, రెవెన్యూ, అటవీ, పర్యావరణ విభాగాల ప్రిన్సిపల్ సెక్రటరీలకు లీగల్ నోటీసులు పంపారు.

26వ తేదీ ఈ పరిణామాల నేపథ్యంలో కాలేజోళ్లు హైకోర్టులో కేసు వెనక్కు తీసుకోవడంతో ఆ కేసు కొట్టేయబడింది. అయినప్పటికీ ఆ రోడ్డు తొలగించలేదు.

**శిక్షించాల్సిన చోట శిక్షణ**

ఏప్రిల్ 2వ తేదీ డివిజన్లలోని రెవెన్యూ అధికారులకు చట్టాలపై శిక్షణ కార్యక్రమాన్ని అన్నమాచార్య కళాశాలలో ఏర్పాటు చేశారు. ఇందులో ఐఏఎస్ అధికారులైన సబ్ కలెక్టర్, కలెక్టర్ కూడా పాల్గొన్నారు. చెరువు కబ్జా చేసి కాలేజి కట్టారని, ఆ నిర్మాణాలను తొలగించాలని బలమైన డిమాండ్ ఉన్నా, ఏదోక సంఘటనతో ఆ విషయం నిత్యం జనాల్లో నానుతూనే ఉన్నా అదే కళాశాలలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం తీవ్రమైన ఆరోపణలకు తావిచ్చింది.

5వ తేదీ దీనిపై "సూర్య" పత్రికలో "శిక్షించాల్సిన చోటే శిక్షణ" అనే శీర్షికన మరో కథనం ప్రచురించింది. అత్యున్నత విలువలు పాటించాల్సిన ఐఏఎస్ అధికారులు కనీస విలువలు కూడా పాటించడం లేదని విమర్శించింది.

**స్మశానం బోర్డు కూడా పీకేశారు**

ఏప్రిల్ నాలుగో వారంలో అధికారుల నుంచి ఇంత బలమైన అండదండలు అందుతుండటంతో బోయినపల్లి వాసులు కాలేజీ పక్కనున్న తమ స్మశానం వద్ద ఏర్పాటు చేసుకున్న నేమ్ బోర్డును పీకి పడేయించారు. దీనిపై ఆ గ్రామస్తులు తహసీల్దారుకు 28వ తేదీ ఫిర్యాదు చేశారు. కానీ ఆమె అక్కడ తిరిగి బోర్డు పెట్టించకుండా తెలివిగా అక్కడ ఆర్చ్ కట్టుకోమని సూచించారు. దీంతో "స్మశాన సమస్య మళ్లీ మొదటికి" అంటూ 29వ తేదీ "సూర్య" మరో కథనం ప్రచురించింది. అయినప్పటికీ బోర్డు పెట్టించలేదు.

## (ప్యాచ్‌లు) ఫిర్యాదు చేస్తే కేసు పెట్టడం

తాళ్లపాక చెరువు కబ్జాలపై 2024 అక్టోబరు 23వ తేదీ "నేటి దినపత్రిక సూర్య" కథనాలు రాశాక టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఆయన దానిని రాజంపేట సబ్ కలెక్టరుకు పంపి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. దీంతో వారు 26వ తేదీ జర్నలిస్టులు, న్యాయవాదులతో కలిసి వెళ్లి సబ్ కలెక్టరును కలిసి సమస్యను విశదీకరించి చెప్పి వచ్చారు. తర్వాత నాలుగు రోజులకు తన బంగళాకొచ్చి దౌర్జన్యం చేశారంటూ కానాల విజయ భాస్కర్ రెడ్డి, ఖగేశ్వర్ రెడ్డి అనే ఇద్దరు న్యాయవాదులపై సబ్ కలెక్టర్ కేసు పెట్టించారు. ఆమె కబ్జాదారులతో కుమ్మక్కై తమపై తప్పుడు కేసు పెట్టించిందని న్యాయవాదులు హైకోర్టులో కేసు వేశారు. అధికారులు ఇప్పటికీ కౌంటర్ దాఖలు చేయలేదు.

**స్మశానం పేరిట రోడ్డును రక్షించడం**

హైదరాబాద్ – చెన్నై హైవే నుంచి యూనివర్సిటీకి ఉన్న సిమెంటు రోడ్డు చెరువులో ఉందని, దానిని తొలగించాలని నోటీసులిచ్చిన రెవెన్యూ అధికారులు ఇప్పుడు అదే రోడ్డును రక్షించడానికి నానాతంటాలు పడుతున్నారు. నిన్నమొన్నటి వరకు ఈ రోడ్డు తమదని, స్మశానానికి మృతదేహాలను ఈ దారిన తీసుకెళ్లడానికి వీల్లేదని కాలేజోళ్లు అడ్డుపడుతూ వచ్చినా పట్టించుకోని అధికారులు ఇప్పుడా రోడ్డును స్మశానం కోసం ఉపయోగిస్తున్నామని చెబుతున్నారు. ఏ అవసరాలకైనా సరే చెరువును చీలుస్తూ అంతెత్తున నాలుగు లేన్ల సిమెంట్ రోడ్డును నిర్మించనిస్తారా, ఉండనిస్తారా?

**పీజీ ఆర్ఎస్‌కు తప్పుడు రిపోర్టు పంపడం**

న్యాయవాది ఖగేశ్వర్ రెడ్డి ప్రధానమంత్రికి చేసిన ఫిర్యాదు సీపీగ్రామ్స్ నుంచి సీఎంఓకు వచ్చింది. వాళ్లు ఆయనతో మాట్లాడి మరిన్ని వివరాలు తీసుకుని పీజీ ఆర్ఎస్ లో ఫిర్యాదు నమోదు చేసి కలెక్టరుకు పంపారు. ఆ ఫిర్యాదుకు అంత ప్రాధాన్యత ఉన్నప్పటికీ కలెక్టరు న్యాయవాదిని సంప్రదించకుండానే సమస్యను పరిష్కరించినట్లు ప్రభుత్వానికి రిపోర్టు పంపాడు. "కలెక్టరేట్ కు వెళ్లి ఎండార్స్మెంట్ చూస్తే అది డొంక తిరుగుడు పాయింట్లతో డొల్లగా ఉంది" అని ఖగేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**చట్టాలు, ప్రవర్తనా నియమావళి ఒప్పుకోవు**

ఇలాంటి చీప్ ట్రిక్స్ అన్నీ బలంగా అడిగేవాళ్లు లేనంతవరకే పనిచేస్తాయని, ప్రశ్నించేవారు ఉంటే వారి ఆటలు సాగవని పరిశీలకులు చెబుతున్నారు. ఈ వ్యవహారం హైకోర్టు దాకా వెళ్తే సంబంధిత అధికారులంతా శిక్షార్హులవుతారనే విషయాన్ని విస్మరిస్తే ఎలాగని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ఆ రోడ్డుకు అనుకూలంగా హైకోర్టులో కాలేజోళ్లు వేసిన కేసు కొట్టివేయబడిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలుకుతున్నారు. తప్పు చేశారని రుజువులు ఉన్నప్పుడు చేసినోళ్లు ఎంత పెద్ద స్థాయిలో ఉంటే అంత పెద్ద తప్పు అవుతుందనే దాన్ని మర్చిపోకూడదని అభిప్రాయపడుతున్నారు. చట్టాలతో పాటు ప్రవర్తనా నియమావళిని కూడా గుర్తుంచుకోవాలని, మర్చిపోతే సంస్థాగత చర్యలకు బాధ్యులవుతారని అధికారులను హెచ్చరిస్తున్నారు.

## ఈ ఒక్క ఫొటో చూస్తే చాలు

**(మొదటి పేజీ తరువాయి)**చేయాల్సిన అవసరం కూడా లేదు. డ్రోన్ తో తీసిన ఒక్క ఫొటో చూస్తే చాలు. కాలేజీ భవనాలు, రోడ్డు, ప్రహరీ ఏది కూడా ఏ రకంగానూ ఆమోదయోగ్యం కానప్పటికీ ఆ కాలేజీని గత ప్రభుత్వం ఏడాది డీమ్డ్ యూనివర్సిటీగా చేసి పడేసింది. ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసినా అత్యున్నత స్థాయి అధికారులు మోకాలడ్డుతున్నారు.




## నీటి వనరుల రక్షణ రాజ్యాంగ బాధ్యత – సుప్రీంకోర్టు

నీటి వనరులను రక్షించడం అనేది ప్రభుత్వాలకు రాజ్యాంగం అప్పగించిన విధి అని సుప్రీంకోర్టు 2024 జూలై 16వ తేదీ స్పష్టం చేసింది. ఉత్తరప్రదేశ్‌లో నీటి వనరుల ఆక్రమణలపై వచ్చిన కేసులో (మీర్జా అబిద్ బేగ్ vs. స్టేట్ ఆఫ్ యు.పి. & ఓర్స్, 2024) ముఖ్యమైన ఉత్తర్వులు జారీ చేసింది. జస్టిస్ అభయ్ ఎస్. ఓకా మరియు జస్టిస్ జస్టిస్ మహీష్ బెంచ్, 2024 జూలై 16న ఇచ్చిన తీర్పులో "రాష్ట్ర ప్రభుత్వాలు చెరువులు, సరస్సులు, ఇతర నీటి వనరులను కాపాడేందుకు పరమ ప్రాధాన్యం ఇవ్వాలి. అక్రమంగా నింపబడిన నీటి వనరులను పునరుద్ధరించడం రాజ్యాంగ బాధ్యత" అని స్పష్టం చేసింది. ఈ బాధ్యతను గుర్తుంచుకోవాలని పర్యావరణ మంత్రిత్వ శాఖ సెక్రటరీ నియమించిన కమిటీని ఆదేశించింది. అదనంగా, కమిటీ రిపోర్టులను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ద్వారా కోర్టుకు 2024 నవంబర్ 15 నాటికి సమర్పించాలని, ఆ తర్వాత 2024 నవంబర్ 22న దిశా నిర్దేశాల కింద విచారణ కోసం జాబితా చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ పరిశీలించే సమయంలో ఫిర్యాదుదారుడు మాత్రమే హాజరు కావాలని, ఇతరులు పాల్గొనకూడదని కూడా స్పష్టం చేసింది.

## రాజంపేట మండల రూరల్ ఎన్నికల పరిశీలకులుగా మాజీ మండలాధ్యక్షులు గంగరాజు వెంకటేశ్వరరాజు నియామకం



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన ఓబులవారిపల్లి మండలం సున్నపరాలపల్లె గ్రామ నివాసి, ఓబులవారిపల్లి మాజీ మండల అధ్యక్షులు గంగరాజు వెంకటేశ్వరరాజును ఎన్నికల పరిశీలకులుగా నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వొమ్ము చేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర ఐటీశాఖ మాత్యులు నారా లోకేష్ ల ఆశయాలకు అనుగుణంగా నిరంతరం పార్టీకి సేవ చేస్తానని ఆయన అన్నారు. రాజంపేటలో ఎన్నికల పరిశీలకులుగా ఉండడం పార్టీని బలోపేతం చేసి పార్టీకి సాయి శక్తుల కృషి చేస్తానని గంగరాజు వెంకటేశ్వరరాజు విలేకరులకు తెలిపారు. తన పదవికి సహకరించిన పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన




**వీరబల్లి, మేజర్ న్యూస్:** వీరబల్లి మండల కేంద్రంలోని ఈడిగ పల్లిలో రాయచోటి విజయ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు రెండు వందల మందికి బీపి, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరం నిర్వాహకుడు డాక్టర్ మడితాటి యుగంధర్ రెడ్డి మాట్లాడుతు ప్రతి నిరుపేద కుటుంబానికి వైద్యం అందించాలనే లక్షంతో ఈ శిబిరాన్ని నిర్వహించామని భవిష్యత్తులో మండల నలుమూలల ప్రజలకు వైద్య శిబిరాలు నిర్వహించి సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ హాస్పిటల్ సిబ్బంది, మోహన్, జగిలి బాబు, విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుండి జారిపడిన ఘటనలో వృద్ధుడు తీవ్ర గాయాలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని శెట్టిగుంట ఉప్పరపల్లి వద్ద రైలు నుండి జారిపడిన ఘటనలో వృద్ధుడికి తీవ్రంగా గాయపడినట్లు స్థానికులు తెలిపారు.ఈ ఘటనలో ఆదివారం ఉదయం ప్రమాదం శాత్తు జారిపడి గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు.వెంకటాద్రి ఎక్స్ప్రెస్ లో వెళుతున్న సమయంలో కాలుజారి రైలు నుండి జారిపడినాడని స్థానికులు తెలిపారు. సమాచారాన్ని తెలుసుకున్న స్థానికులు వెంటనే 108 సిబ్బందికి సమాచారం అందివ్వగా 108 ద్వారా రైల్వేకోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. వృద్ధుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆస్పత్రి సిబ్బంది తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ఇద్దరికి తీవ్రగాయాలు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** రామసముద్రం మండలంలో శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.పోలీసుల కథనం మేరకు మండలంలోని దిగువపల్లెకు చెందిన నారాయణ స్వామి భార్య ఎం.లక్ష్మీనరసమ్మ (65) కృష్ణమ్మ (70),శ్రీనివాసులు (50)లు ద్విచక్రవాహనంలో అదే మండలంలోని పనసమాని కుంటలో జరుగుతున్న రామకోటి భజనకు బయల్దేరారు. మార్గమధ్యంలోని చెంబకూరు పంచాయతీ,బలిజపల్లి ఏసీ గోడౌన్ వద్ద వీరి ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొంది.ఈ ప్రమాదంలో లక్ష్మీనరసమ్మ మృతి చెందగా కృష్ణమ్మ(70), శ్రీనివాసులు (50)కు తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు బాధితులను 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం వారిని తిరుపతి రుయాకు తరలించారు.





# అండర్ బ్రిడ్జిపనులు త్వరగా పూర్తిచేయండి

### - ఎంపి పీవీ మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలం బుడుగుంటపల్లి వద్ద 9.5 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జి పనులను అకస్మాత్తుగా అధికారులతో కలిసి పరిశీలించి, పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే రైల్వే అధికారులతో మాట్లాడి వాటి పరిష్కార దిశగా మార్గం చూపుతామని కాంట్రాక్టర్కు సూచించిన లిరాజంపేట పార్లమెంటు సభ్యులు పివి మిథున్ రెడ్డి , వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి %ు% నియోజకవర్గ ఇన్చార్జ్%ు% మాజీ శాసనసభ్యుల కొరముట్ల శ్రీనివాసులు అన్నారు.



అంతేకాకుండా ఈ కార్యక్రమంలో గుంతకల్లు రైల్వే బోర్డుమెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి, సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, అడ్వకేట్ సురేష్ బాబు, సూరి, సర్పంచ్ బుడిగి శివయ్య, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గునిశెట్టి రమేష్, ఎంపీటీసీ బండారు మల్లికార్జున, రత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

---

## నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నాయకులు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** కొండూరు. మాజీ శాసనసభ్యులు కొండూరు మారారెడ్డి రాజంపేట మాజీ శాసన సభ్యురాలు కొండూరు ప్రభావతమ్మ మనవడు కొండూరు విష్ణువర్ధన్ రెడ్డి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన దంపతులు ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేసిన. కోడూరు సర్పంచ్ బుడిగిశివయ్య కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మండల నాగేంద్ర, రంగనాయకులపేట వైఎస్ఆర్సిపి ఇన్చార్జి యనమల రత్నయ్య తన్నీరు ఆంజనేయులు ఎంపిటిసి వార్డు సభ్యులు, మహమ్మద్ ఆజాద్ బిసి కార్యదర్శి, పెనుగొండ సుబ్బరాయుడు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న నిస్సార్ అహమ్మద్

### - వైసిపి శ్రేణులతో మమేకమైన నియోజకవర్గం సమన్వయకర్త

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలో జరిగిన వివాహ వేడుకలు,గృహప్రవేశ వేడుకలలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి,మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు.ఇస్మాయిల్ ఆహ్వానం మేరకు ఆర్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన కుమార్తె షానోర్,సద్దాం హుస్సేన్ వివాహ వేడుకలలో పాల్గొన్నారు.పఠాన్ కాలేషా ఆహ్వానం మేరకు పిపిఆర్ కల్యాణ మండపంలో తోసుఫ్,మహమ్మద్ రఫీ వివాహ వేడుకలలో పాల్గొన్నారు.పుంగనూరులో జూనైద్ బాషా,సమీరా వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.మదర్ సాబ్ ఆహ్వానం మేరకు నందిరెడ్డిగారిపల్లిలో నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా కార్యకర్తలు,నాయకులను పేరు,పేరునా పలకరించారు.ఈ కార్యక్రమంలో వైకాపా మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా,డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి,తట్టి శ్రీనివాసులు రెడ్డి,ఖాజా,మునిసిపల్ వైస్ ఛైర్మన్లు నూర్ ఆజాం,జింకా చలపతి,దండాల రవిచంద్రా రెడ్డి,వైసీపీ యూత్ వింగ్ స్టేట్ సెక్రటరీ ఇర్ఫాన్,నాగభూషణం పుంగునూరు మాజీ చైర్మన్,అలీం బాషా,అమరనాథ్ రెడ్డి,ఫిరోజ్,హర్షవర్షన్ రెడ్డి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లె మహేష్ బాబు,మల్లయ్య,విశ్వనాథరెడ్డి,జహీర్,నూర్ మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





# హజ్ యాత్రను పూర్తి చేసుకున్నవారికి ఘనస్వాగతం పలుకుదాం

– మదనపల్లి ఎమ్మెల్యేని ఆహ్వానించిన హజ్ కమిటీ చైర్మన్ హసీన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్:** మదనపల్లి నియోజకవర్గం నుండి (పవిత్ర మక్కా) హజ్ యాత్రను విజయవంతంగా ముగించుకొని మంగళవారం బెంగళూరు ఎయిర్ పోర్టుకు చేరుకోనున్న యాత్రికులకు స్వాగతం పలికేందుకు ముఖ్య అతిథిగా రావాలని మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హసీన్ బాషా,ఎమ్మిగనూరు టిడిపి నాయకులు ఎమ్మెల్సీ బీటీ నాయుడులు మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసానికి వీరు విచ్చేసి ఆయనతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హజ్ యాత్రికులకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేసిందన్నారు. హజ్ యాత్రికులు ఎటువంటి ఇబ్బంది లేకుండా అల్లా ఆశీస్సులతో యాత్రను పూర్తి చేసుకోవడం శుభసూచకమన్నారు. హజ్ కమిటీ ఆహ్వానం మేరకు మదనపల్లినుండిహజ్‌యాత్రను దిగ్విజయంగా పూర్తిచేసుకుని వస్తున్నవారికి స్వాగతం పలికేందుకు హాజరవుతానని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్,ఎస్.ఆర్. షంషీర్,మైనార్టీ నాయకులు షేక్ దాదు, ఇంతియాజ్,నిమ్మనపల్లి సాజిద్,తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సంస్థాగత ఎన్నికల్లో తెలుగుదేశం సత్తా చూపిద్దాం

– ఎన్నికల పరిశీలకులకు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** త్వరలో జరుగబోవు సంస్థాగత ఎన్నికల్లో పీలేరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సత్తా చూపిద్దామని నియోజకవర్గంలోని మండలాలకు పరిశీలకులుగా నియమితులైన ఆర్.జె.వెంకటేష్,గుత్తికొండ త్యాగరాజు,బుర్రా వెంకటరమణలకు పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని పలు మండలాలకు పరిశీలకులుగా నియమితులైన నాయకులు ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి ఇతర నియోజకవర్గాల్లో మండలాల సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా అధిష్టానం నియమించిందన్నారు. సమిష్టిగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలలో తిరుగులేని ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలోని మండలాలకు తనతోపాటు పార్టీలో అనుభవం కలిగిన వారిని పరిశీలకులుగా నియమించడం శుభ పరిణామమన్నారు. ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మరియు పార్టీ శ్రేణులతో కలిసి సమన్వయంతో పనిచేసి సంస్థాగత ఎన్నికల్లో క్లీన్ స్వీప్ సాధిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సురేంద్ర యాదవ్,నరసింహా రెడ్డి,గండికోట గణేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** ఆదివారం రాజంపేట టిడిపి కార్యాలయంలో బాధిత కుటుంబానికి చేయూత అందిస్తూ వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసి తిరిగి గౌరవంగా జీవనం సాగించేలా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడు తుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. అనంతరంటిడిపి కార్యాలయంలో అన్నం నాగలక్ష్మి కుటుంబ సభ్యులకు 81,897 రూపాయల చెక్కును వారికి అందించడం జరిగినది. వారి కుటుంబ సభ్యులు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుకి ధన్యవాదాలుతెలుపడంజరిగినది. గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, రాజంపేట టౌన్‌క్లస్టర్ఇంచార్జ్‌కొల్లిరెడ్డినాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, పలువురు టిడిపి ముఖ్య నాయకులుకార్యకర్తలుపాల్గొనడం జరిగినది.

# మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



**సిద్దవటం మేజర్ న్యూస్ :** మండలంలోని మాధవరం గ్రామంలోని హెల్త్ కేర్ క్లినిక్ నందు ఆదివారం, కడప అర్జున్ హాస్పిటల్ వారిచే నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ఉప్పరపల్లి, భాకరాపేట, మాధ వరం, గ్రామాలకు చెందిన,100 మందికి పైగా ఉచిత మెగా వైద్య శిబిరానికి పేషెంట్లు రావడంతో విశేష స్పందన లభించింది ఈ సందర్భంగా డాక్టర్ అర్జున్‌కుమార్ మాట్లాడు తూ మాట్లాడుతూ, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పేషెంట్లు ఎక్కువ శాతం నమోదు అయ్యాయని,జ్వరము,ఒళ్ళు నొప్పు లు విరోచనాలు ఉన్న పేషెంట్లను గుర్తించి రక్త నమూనాలు సేకరించామని మా వైద్యశాలలో ఎల్లవేళలా అత్యవసర కేసులకు కడప,అర్జున్ వైద్యశాలలోచికిత్సలు అందు బాటులో ఉన్నాయనిగర్భిణీస్త్రీలకు సంబంధించి ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ వైద్య అధికారి, శిరీష, డాక్టర్ లక్ష్మీ నారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# 2047 వికసిద్భారత్ లక్ష్యంగా మోడీ పాలన

– పేదల సంక్షేమానికి 11 సంవత్సరాల నరేంద్ర మోడీ సూపరిపాలన – పోతు గుంట రమేష్ నాయుడు



**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలం పుల్లంపేటలో కేంద్రంలో నరేంద్ర మోడీ పరిపాలన 11 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా వికసిత్భారత్ సంకల్ప సభ బిజెపి పుల్లంపేట మండల అధ్యక్షులు మనోహర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్న ప్రపంచం మెచ్చిన గొప్ప నాయకుడు నరేంద్ర మోడీ 2014లో అధికారంలోకి వచ్చినాక ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలకు తీసుకొని ఈ దేశాన్ని 11 వ స్థానంలో ఉన్న భారతదేశాన్ని నాలుగవ అతిపెద్ద ఆర్థిక దేశంగా చేసిన ఘనత నరేంద్ర మోడీ దీ అని, అలాగే 2014 స్వచ్ఛ భారత్ మిషన్ కింద మహిళల ఆత్మగౌరానికి అనేకమందికి టాయిలెట్స్ మరుగుదొడ్లు నిర్మించడం, గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద దేశంలో 81 కోట్ల మందికి ఉచితంగా బియ్యం పంపిణీ చేయడం, హర్ ఘర్ ఘర్ జల్ కార్యక్రమం కింద ప్రతి ఇంటికి కులాయి మంజూరు చేయడం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇప్పటికి నాలుగు కోట్ల ఇల్లు మంజూరు చేయడం, పేదలకు ముద్ర లోన్లు ఇవ్వడం రైతులకు కిసాన్ సామాన్ నిధి యోజన పథకం కింద సంవత్సరానికి 6000 రూపాయలు ఇవ్వడం,ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న అయోధ్య సమస్యను పరిష్కరించడం, జమ్మూ కాశ్మీర్లో 370 ఆర్టికల్ తొలగించడం, కాశి ఆలయాన్ని సుందరీకరించడం దేశంలో ఉన్న అనేక ఆలయాలకు ప్రసాద్ పథకం కింద





నిధులు మంజూరు చేయడం, దేశ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందు ఉండడం, ఒకప్పుడు విదేశాల నుంచి మనం రక్షణ వ్యవస్థకు సంబంధించిన ఆయుధాలు కొనుక్కునే స్థాయి నుండి నేడు విదేశాలకు మన రక్షణ రంగా వస్తువుల అమ్మే స్థాయికి మన దేశం ఎదగడం, వీటన్నిటికీ గొప్ప పరిపాలన అధ్యక్షుడు అయినటువంటి నరేంద్ర మోడీ నాయకత్వంలోనే వెన్ని సాధ్యమవు తున్నాయని అన్నారు. అటువంటి నాయకుడికి మద్దతుగా మనందరం కూడా చేయి చేయి కలిపి 2047 వికసిత్ భారత్ లక్ష్యంలో అందరూ భాగస్వామ్యం కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గద్దం జంగల్ రాజు, బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసులు, రామసుబ్బారెడ్డి, తోట శ్రీనివాసులు, సాధు సుబ్బరాయుడు, మీనాక్షి సుబ్బరాయుడు, ఎన్ పరమేష్ మండలంలోని ప్రజలు మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో స్థానికంగా మొక్కలు నాటడం అలాగే స్థానికంగా ఉన్నటువంటి యువకులు పెద్ద ఎత్తున పార్టీలో కి ఆహ్వానించడం జరిగింది.

# అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన కుల ఉన్మాదులను అరెస్ట్ చేయాలి




**కలికిరి మేజర్‌న్యూస్:** అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన కుల ఉన్మాదులను గుర్తించి అరెస్టు చేయాలని అఖిలభారత్ మాల సంఘాలజేఏసీయువనాయకుడు మలతోటి నరేష్ అన్నారు. ఆదివారం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి ధ్వంసం చేయడాన్ని ఖండించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కె. వి పల్లి మండలం, గర్నిమిట్ట పంచాయతీ, మల్లారపువాండ్లపల్లె సమీపంలో నల్లగుట్ట క్రాస్ వద్ద గత ప్రభుత్వంలో దళితులకు ఇండ్ల నిర్మాణం కొరకు హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయడంతో కొంతమంది దళితులు ఇంటి నిర్మాణంకోసంపునాదులువేసిఆకాలనీ ఆవ రణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి గత మూడు సంవత్సరాల నుంచి అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేవారని, బుధవారం రాత్రి గుర్తుతెలియని కుల ఉన్మాదులు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా బాధాకర విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా కె. వి పల్లి మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం చూపుడువేలునుకొంతమంది దుండగులు ధ్వంసం చేసిన సందర్భాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. వెంటనే దోషులను గుర్తించి కఠిన శిక్షవిధించాలనిఆయనడిమాండ్‌చేశారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహం స్థానంలో కొత్త అంబేద్కర్ విగ్రహాన్ని పునఃప్రతిష్టించాలని లేనిపక్షంలో త్వరలో రాష్ట్రస్థాయిలో ఉన్న కుల సంఘాల నాయకులతో సంప్రదించి చలో కె. వి. పల్లి అనే కార్యక్రమానికిపిలుపునిస్తామనిఆయనహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత మాల సంఘాల జేఏసీ నాయకులు గుర్రం నారాయణ, నక్క వెంకట్ రమణ, బి. దామోదరం, జి సురేంద్ర, కోటపాటి రెడ్డమ్మ, ఊటుపల్లి రమణ, కొప్పు గంగులమ్మ, రామకృష్ణ , పాటూరు దామోదరం, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు లోబడే గాయత్రి స్టోన్ క్రషర్స్ నిర్వహణ

– జబ్బల శ్రీనివాసులు ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్రలు – గాయత్రి గ్రూప్స్ కంపెనీ డైరెక్టర్ జబ్బల శ్రీ సాయి వెల్లడి

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** జబ్బల శ్రీనివాసులు పారిశ్రామిక,రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక కొందరు ఆయనపైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని,ప్రభుత్వ నిబంధనలకు లోబడే గాయత్రి క్రషర్స్ నిర్వహిస్తున్నామని గాయత్రి గ్రూప్స్ కంపెనీ డైరెక్టర్ జబ్బల శ్రీ సాయి స్పష్టం చేశారు.ఆదివారం టిడ్కో కాలనీ సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాది వాస్తవానికి వ్యాపార కుటుంబమని,నియమ నిబంధనలను అనుసరించి వ్యాపారాలు నిర్వహిస్తామన్నారు.ఇటీవల కొందరు గాయత్రి క్రషర్స్,పోతబోలు సైట్ గురించి అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్నారు.2004లో అప్పటి మదనపల్లి తహసిల్దార్ 3.5 ఎకరాలలో జబ్బల మీనా,జబ్బల శ్రీనివాసుల పేరిట గాయత్రి స్టోన్ క్రషర్స్ నిర్వహణకు అనుమతులు ఇచ్చారన్నారు.అప్పటి నుండి తాము క్రమం తప్పకుండా రెన్యువల్ చేసుకుంటూ క్రషర్స్ నిర్వహిస్తున్నామన్నారు.ఆంధ్రప్రదేశ్ మైనింగ్ శాఖ ఇందుకు ఎన్ఓసీ సైతం ఇచ్చిందన్నారు.మూడు నెలల కిందట 2029 వరకు రెన్యువల్ చేసిన పత్రాలను పాత్రికేయుల ముందు ఉంచారు.అయితే జూన్ 10న అర్ధరాత్రి కొంతమంది దుండగులు వారిని ప్రవేశించి గాయత్రి కంపెనీకి చెందిన వాహనాలను ధ్వంసం చేసి,సిబ్బందిపై దాడి చేశాన్నారు.ఈ విషయంపై జిల్లా ఎస్పీ,మదనపల్లి డి.ఎస్.పి,తాలూకా సిఐలకు ఫిర్యాదు చేయగా ఇటీవల గాయత్రీ క్రషర్స్ కంపెనీకి నష్టం కలిగించిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు.



ఇకపోతే పోతబోలు సైట్ నందు మంచి రిసార్ట్,ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఇతరుల వద్ద భూమి 7.5 ఎకరాల కొనుగోలు చేశామన్నారు.ఈ సైటును తహసిల్దార్,ఇతర రెవెన్యూ అధికారులు సందర్శించి ఆక్రమణ జరగలేదని తేల్చారన్నారు.అయితే దీనిపై కొందరు చెరువు భూమి,ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు ప్రచారం చేస్తున్నారనిఇది పూర్తిగా అవాస్తమని వెల్లడించారు.గత కొన్ని దశాబ్దాలుగా వ్యాపార,పారిశ్రామిక రంగంలో ఉన్నామని ఎక్కడ అవకతవకలకు పాల్పడలేదని వివరించారు.ఇప్పటికైనా జబ్బల శ్రీనివాసులు కుటుంబంపై,గాయత్రి గ్రూప్స్ ఆఫ్ కంపెనీపై అవాస్తవాలు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో జబ్బల కుటుంబం,గాయత్రి గ్రూప్స్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతినెల నాలుగవ ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం

– సద్వినియోగం చెసుకోవాలని నిర్వాహకులు చిన్ని సూచన

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ప్రతినెల 4వ ఆదివారం చెన్నై శంకర్ నేత్రాలయ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చిన్ని తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ మదనపల్లి మరియు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు దృష్టి లోపాలు ఎదుర్కొంటున్న వారు,ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని,దృష్టి సమస్యలను అధిగమించాలని కోరారు.కంటిలో శుక్లం ఉన్న వారిని గుర్తించి,వారిని చెన్నైకి శంకర్ నేత్రాలయ బస్సులో తీసుకువెళ్లి ఐఓఎల్ ఆపరేషన్లు పూర్తి చేసిన అనంతరం,తిరిగి మదనపల్లి చేర్చడం జరుగుతుందని వివరించారు. బెంగుళూరు రోడ్డులోని జిఆర్టీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరం జరుగుతుందని తెలిపారు.గడచిన కొన్ని




సంవత్సరాలుగా,ప్రతినెల 4వ ఆదివారం కొనసాగుతున్న ఈ కంటి వైద్య శిబిరాల ద్వారా వేలాది మంది దృష్టి లోపాలు ఎదుర్కొంటున్న వారికి దృష్టిలోపాల సరిచేయడం జరిగిందని,కావున ఈ అవకాశాన్ని మదనపల్లి నియోజకవర్గం పరిసర మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే రోగులకు ఉచితంగా మందులు, కంటిఅద్దాలుఇవ్వడంజరుగుతుందన్నారు.మరిన్ని వివరాల కుచిన్ని 9440078976,9849173171నెంబర్లను సంప్రదించాలన్నారు.

# గురిగింజ కుంట వెంకటరమణ నాయుడు దశ దిశ దిన కర్మకు హాజరైన చమర్తి



**సుండుపల్లి,మేజర్‌న్యూస్ :** ఆదివారం సుండుపల్లి మండలం చిన్న గొల్లపల్లి గ్రామ పంచాయతీ అప్పయ్య గారి పల్లి వెంకట రమణనాయుడు దశ దిశ దిన కర్మకు హాజరై రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్‌మోహన్ రాజు నివాళులు అర్పించారు. అనంతరంఆయనమాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరమణ నాయుడు మృతి పార్టీకి తీరనిలోటు అని, పార్టీలో ఒక మంచి నాయకున్ని కోల్పోవడం చాలా బాధాకరమని తెలిపారు. అంతేకాకుండా వారి కుమారుడు శివప్రసాద్ నాయుడు కుటుంబసభ్యులకుమనో ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలోపలువురుటిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



# వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు




**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా వచ్చిన కొండపల్లి వెంకట సుభాష్ ఆధ్వర్యంలో 300 మందికి ఉచిత షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, స్థానిక శివాలయం నందు గాదం శెట్టి శేషయ్య, చెక్క గోపాలకృష్ణ పేరు మీద శాశ్వత 2 సిమెంట్ బెంచీలు ఏర్పాటు, రైతులకు సన్మానము మరియు ఎరువుల పంపిణీ, కార్మికులకు గొడుగుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు వి206 ఏ వైస్ గవర్నర్ పెండ్యాల విజయ్ కుమార్ డిస్టిక్ కోఆర్డినేటర్ వేమ కిషోర్ బాబు, ట్రీజన్ 4 చైర్మన్ గాదంశెట్టి సుమన్, రీజనల్ సెక్రెటరీ కుమార్, జోన్ చైర్మన్ వేమ మంజుల, క్లబ్ ప్రెసిడెంట్ తిరునామల సత్యానారాయణ, కలువ సోమశేఖర్, టంగుటూరి దశరథ వనిత క్లబ్ అధ్యక్షురాలు తిరునామల లీలావతి, పెసల పద్మావతి, బైసాని చైతన్య శ్రీ మరియు వాసవి మరియు వనిత క్లబ్ సభ్యులందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

# కృత్రిమ కాలు కొరకు దరఖాస్తు చేసుకోండి



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** చేతన ఫౌండే షన్ వారి ఆధ్వర్యంలో కృత్రిమ కాలు కొరకు 2025 జూన్ 29 వతేదీనఅన్నమయ్య జిల్లా లోని అన్ని నియోజకవర్గాలలోని కృత్రిమకాలు అవసరమైన విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోగలరని ఈకార్యక్రమం అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయము నందు జరుగుతుందనిఅధ్యక్షులుడా.మల్లు సుబ్బ నరసారెడ్డి తెలిపారు. ఆ రోజు కాలు కొలతలు తీసుకొని పది రోజులు తరు వాత ఆధునిక వెయిట్ లెస్ కృత్రిమ కాలు ఉచితంగా అమర్చ బడును. కావలసినవారుక్రింది వారికి ఫోన్ చేసి (కార్యాలయ పని వేళల్లో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం6.00గంటల లోపల) మీపేరు(రిజిస్టర్ ) నమోదు చేసుకోవలెనుఅని పుల్లంపేట మండల విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘ అధ్యక్షులుమల్లు సుబ్బనరసారెడ్డి తెలియజేశారు.సంప్రదించవలసిననెంబర్లు ఫోన్ నెం:అశోక్ 9014110325, సుబ్బయ్య : 9966475742,లక్ష్మీదేవి: 6304716822.

## టిడిపి నాయకులు షేక్ షాహిద్ కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొన్న జగన్ మోహన్ రాజు



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట పట్టణంలోని వజ్రం కల్యాణ మండపంలో ఆదివారం జరిగిన టిడిపి నాయకులు షేక్.షాహిద్ కుమార్తె షేక్.షేఖ, వరుడు షేక్ మహమ్మద్ అజీజ్. వివాహ మహెూత్సవానికి విచ్చేసి రాజంపేట టిడిపి పార్ల మెంట్ అధ్యక్షులు చామర్తి జగన్ మోహన్ రాజు వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోఈ కార్యక్రమంలో షేక్ .మంజూర్ అలీ, షేక్. అబ్దుల్ ఖాదర్, రాజంపేట సూర్య రిపోర్టర్ ఆఆ.అలీ షేర్, స్టేట్ రోడ్ డెవలప్మెంట్ మాజీ డైరెక్టర్ జి.గుల్జార్ భాష, షేక్ అరీఫ్, షేక్, తోఫిక్, షేక్ అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.



## బొలెరో ఢీకొని రైతు దుర్మరణం..

**పెద్దతిప్పసముద్రం, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో రైతు దుర్మరణం చెందిన ఘటన ఆదివారం పీటీఎం మండలంలో చోటు చేసుకుంది. ఏఎస్ఐ గోపాల్ నాయక్ కథనంమేరకు..మండలంలోని కుమ్మోరు పల్లికి చెందిన రైతు రవీంద్ర(72) అదే ఊరికి చెందిన వెంకటరమణను వెంట తీసుకొనితనబైకుపైసొంతపనిమీద పీటీఎంకు వెళ్తుండగా దారి మధ్యలో బొంతలవారిపల్లి క్రాస్ వద్ద బొలెరో బైకును ఢీకొట్టడంతో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. వారిని అంబులెన్స్‌లో మదనపల్లెకు తరలించగా రవీంద్ర మృతి చెందాడు. ఘటనపై పెద్దతిప్ప సముద్రం పోలీస్లు విచారణ చేపట్టారు.

## ఘనంగా హ్యాపీజర్నీ చలనచిత్ర పోస్టర్ ఆవిష్కరణ

- మదనపల్లి యువకుడు హరిహరన్ హీరోగా రంగప్రవేశం

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా చేతుల మీదుగా ఆదివారం హ్యాపీజర్నీ అనే చిత్ర పోస్టరును ఆవిష్కరించారు. ఇందులో మదనపల్లెకిచెందినహరిహారన్ కథ నాయ కుడిగా నటిస్తుండడం విశేషం. ఈ చిత్రాన్ని ఫ్యూచర్ బ్రేట్ ఫీలిమ్స్ సంస్థ నిర్మించిగా చైతన్య కొండా దర్శకత్వంలో సంగీతం చైతన్య రాజ్,ఎడిటర్ కొండవీటి రవికుమార్, కలవాసు ఛాయగ్రహణం యూ.అరుణ కుమార్ వహించారు. ఈ చిత్రం జులై నెలలో విడుదల చేయుటకు సన్నా హాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూమదనపల్లికిచెందిన యువకుడు హరిహరన్ నటిస్తున్న హ్యాపీజర్నీ సినిమా విజయవంతం కావాలని, భవి ష్యత్తులో అగ్ర హీరోగా రాణించాలని ఆకాం క్షించారు. ఈ సినిమాలోసకుటుంబ సపరి వార సమేతంగా చూసే విధంగా అన్నిహం గులు ఉన్నాయని తెలిపారు. హ్యాపీజర్నీసినిమా బృందానికి ఆయనశుభాకాంక్షలుతెలిపారు. కార్యక్ర మం లో కథనాయకుడు హరిహరన్,డాక్టర్ గొల్ల పూడితిరుపతిరావు,కురలి వెంకటరమ ణ, కథనాయకుడితండ్రిమిత్రులు పాల్గొన్నారు.



# పార్టీ సంస్థాగతంగా బలోపేతమే లక్ష్యం

- ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రతాప్ రాజు,సుబ్రమణ్యం నాయుడు - సంస్థాగత ఎన్నికలపై కార్యకర్తలతో ప్రత్యేక కార్యక్రమం






**రాజంపేట,మేజర్‌న్యూస్ :** టీడీపీ పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేసి దేశంలోనే గొప్ప పార్టీగా నిలిపేందుకు సంస్థాగత ఎన్నికలలో బలమైన నాయకత్వానికి ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ అబ్జర్వర్‌లు అద్దేపల్లి ప్రతాప్ రాజు, సుబ్రమణ్యం నాయుడు తెలియజేశారు. ఆదివారం ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్థాగత ఎన్నికల కార్యక్రమం లో కార్యకర్తలకు పలు విషయాల పై సూచనలిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అంటే కార్యకర్తలపార్టీ అని,సంస్థాగతంగా చాలా బలంగా ఉందని,అయితే గ్రామ ,మండల స్థాయి నాయకత్వాలు మరింత బలోపేతం చేసేందుకు,పార్టీ కోసం పని చేస్తున్న వారికి సముచిత స్థానం కల్పించేందుకు సంస్థాగత ఎన్నికలు చాలా ఉపయోగపడతాయని,ప్రతి నాయకుడు,కార్యకర్త క్రింది స్థాయి నుండి పార్టీ కోసం కష్టపడే వారికి మద్దతు ఇచ్చి వారిని బలోపేతం చేసుకుంటూ భవిష్యత్తులో ఎదురయ్యే ఎన్నికలకు సిద్ధం కావాలని వారు తెలియజేశారు.

## యువత పోరును విజయవంతం చేయండి

జిల్లా యువజన విభాగం అధ్యక్షులు,యలగ చర్ల శివప్రసాద్ రెడ్డి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధర్యంలో యువత పోరును కార్యక్రమాన్ని చేయాలనివిజయవంతంచేయాలని వైఎస్ ఆర్సిపి యువజన జిల్లా విభాగం అధ్యక్షుడు యలగ చర్ల శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరూ ద్యోగులు పక్షాన నిలబడి చంద్రబాబు సర్కారుపై నిరసన గళం తెలియజేసేందుకు యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యలగ చర్ల శివప్రసాద్ రెడ్డి అ న్నారు. ముఖ్యంగాఈప్రభుత్వం పూర్తిస్థాయిలో నిరుద్యోగులకు గండి కొట్టిందని దీనిపై నిరసన తెలియజేసేందుకు ఈనెల 23న యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిరలగచర్లశివప్రసాద్‌రెడ్డి పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలోపార్టీకి సంబంధించిన క్రియాశీలక సభ్యులు పాల్గొన్నారు.

## పెనగలూరు మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సమావేశం

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలోని పెనగలూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు కార్యకర్తలతో సమావేశమై అదే విధంగా వివిధ రకాల సమస్యలతో తరలివచ్చిన కార్యకర్తలతో అడిగి తెలుసుకుని వెనువెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వివిధ రకాల సమస్యలను పరిష్కరించిన తెలు గుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాధ నాయుడు. ఈ కార్యక్రమంలో పెనగలూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయ కులు కార్యకర్తలు వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజలు పాల్గొనడం జరిగినది.

## అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా తల్లికి వందనం పథకానికి లబ్ధిదారులుగా గుర్తించాలి

**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** ఈనెల 12వ తేదీన కోటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా తల్లికి వందనం పేరిట విద్యార్థిని విద్యార్థులకు తల్లులు ఖాతాలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ప్రతి విద్యార్థికి 13000 చొప్పున వెయ్యడం జరిగినది దేనికి రాష్ట్ర వ్యాప్తంగా తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నారు కానీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పనిచేస్తున్నటువంటి వాళ్లు కూడా తల్లికి వందనం లబ్దదారులుగా గుర్తించాలి. వారికి కూడా తల్లికి వందనం పథకం కింద అర్హులుగా గుర్తించాలని గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ అసో సియేషన్ డిమాండ్ చేస్తుంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు 13087 చాలీసాలని జీతాలతో కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి వారికి వచ్చే ఈ జీవితంలో ఇంటి అద్దెలు పిల్లల చదువులు బారమైపో తు న్నాయి అలాగే మరి కొంత మంది విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ పథకం అందక ఇబ్బంది పడుతున్నారు చిన్నచిన్న సమస్యలతో తల్లికి వందనం పథకం పడని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వారి స్వల్ప మార్పులకు చేసుకొని సమయం ఇవ్వాలని అర్హులైన విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకం వర్తింప చేయాలి అలాగే మరీ కొంతమంది విద్యార్థిని విద్యార్థులకు కరెంట్ బిల్ ఎక్కువ వచ్చిందని లేక నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయని ఏదో కాం౼ణాలు కొంతమంది లబ్ధిదారులకు తల్లికి వందనం పథకం దూరమ వుతున్నది వాటిని సరిచేసి అర్హులైన విద్యార్థులందరికీ ఈ పథకం వర్తింపు చేసేలా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అలాగే ప్రతి ఒక్క అవుట్సోర్సింగ్ లో ఎంటీఎస్ అమలు చేసి మా చిరు ఉద్యోగస్తులకు న్యాయం చేకూర్తారనిఈ కోటను ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాం

ఆదివారం అనుబంధం



సూర్య
www.suryaa.com
22.6.2025

## 22. 6.2025 నుంచి 28.6.2025 వరకు

# ద్వాదశరాశి ఫలములు (వార ఫలాలు)

### మేషరాశి

అశ్విని 1,2,3,4 పాదములు - భరణి 1,2,3,4 పాదములు
కృతిక 1వ పాదము

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా, ఆరోగ్య విషయంలో అనుకూలంగా ఉంటుంది, విద్యార్థులకు పోటీ తత్వం పెరుగుతుంది, రుణములు చెల్లిస్తారు, రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, అనవసర ఖర్చులను కొంతమేర నియంత్రించుకోగలుగుతారు. రహస్య శత్రువుల విషయంలో జాగ్రత్తలు అవసరం, బాతృ వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి. మానసిక ప్రశాంతతను పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు, ఉల్లాసంగా ఉత్సాహంగా కొత్త పనులు మొదలు పెడతారు. భాగస్వామి వ్యవహారాల మీద దృష్టి సారిస్తారు. జీవిత భాగస్వామి సహకరిస్తారు. వారం మధ్యలో కుటుంబ వ్యవహారాలలో, సంబంధమైన విషయాలలో ఆకస్మిక ఖర్చులు, ప్రయాణాలు చికాకులు ఇబ్బంది కలిగిస్తాయి. వాహనాల నడిపేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మంచి ఫలితాల కొరకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆరాధన మంచిది.

### వృషభరాశి

కృతిక 2.3.4 పాదములు - రోహిణి 1.2.3.4 పాదములు
మృగశిర 1.2 పాదములు

వారం ప్రారంభంలో ఫలితములు గమనించగా సంతాన సంబంధమైన, పెట్టుబడులు విషయాలలో, కొంత చికాకులు. ఉద్వేగాల అధికంగా ఉంటాయి. మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది. ఆర్థిక ఖర్చులు నియంత్రించుకోవడానికి ప్రయత్నం చేస్తారు, సమయానికి ఆహార స్వీకరణ విశ్రాంతి అవసరం, వృత్తిపరమైన ప్రయాణములు. జీవిత భాగస్వామి తోసు వారి యొక్క బంధువులతో మాట్లాడేటప్పుడు, అనవసర అపార్థములకు లోను కాకుండా జాగ్రత్తలు అవసరం. పౌరుషం నాయకత్వ లక్షణాలు ఆదిపత్య ధోరణిని విడనాడాలి. చిన్న చిన్న విషయాలకి కలహములు, అపార్థములున్న రీత్య జాగ్రత్తలు అవసరం. సంబంధించిన అంశముల మీద విస్తృతంగా దృష్టి సారిస్తారు. వారం చివర్లో కోపాన్ని పౌరుషాన్ని నియంత్రించుకోవాలి. విద్యార్థులకు విద్యాసంబంధమైన విషయం మీద దృష్టి సారించాలి.

### మిధునరాశి

మృగశిర 3,4 పాదములు - ఆరుద్ర 1,2,3,4 పాదములు
పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా గృహ వాహన, తల్లి ఆరోగ్యం, వ్యవసాయ సంబంధం అంశాలు కొంత అసౌకర్యం,మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది. ఆరోగ్యం మీద శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థులు విద్య మీద దృష్టి అవసరం. లాభ చంద్రసంచారము చే సంతానముతో అనుబంధము అనుకూలత, సృజనాత్మకత పెరుగుతుంది పెరుగుతుంది, ఎదురుచూస్తున్న వర్తమానాలు దూర ప్రదేశాల నుంచి అందుకుంటారు. ఒక వార్త ఆసక్తిని రేకెత్తిస్తుంది. వారం మధ్యలో అనవసర ఖర్చులు, వాగ్వాదములకు దూరంగా ఉండాలి. తోబుట్టువులతో ముఖ్యముగా అన్నదమ్ములతో సఖ్యత అవసరం.సంతానం నుంచి బహుమతులు అందుకుంటారు, షాపింగులు విందు వినోదాలు, మంచి ఖర్చులు ఆనందాన్ని ఇస్తాయి. మరిన్ని మంచి ఫలితములు కొరకు గణేష్ ఆరాధన, దేవాలయ సందర్శన మంచిది.

### కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము - పుష్యమి 1.2.3.4 పాదములు
ఆశ్లేష 1.2.3.4 పాదములు

వారం ప్రారంభంలో వృత్తిపరమైన విషయాల మీద ఎక్కువ శ్రద్ధ తీసుకుంటారు గృహ వాతావరణం కొంత అసౌకర్యంగా ఉంటుంది. తల్లి ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది. రవి మిధున రాశిలోకి ప్రవేశించడంవ్యయ ప్రభావం కొంత ఖర్చులు, తదుపరి దైర్య సాహసాలు పెరుగుతాయి నిర్ణయం సామర్థ్యం పెరుగుతుంది. ఉన్నత స్థాయి వ్యక్తులతో ఆశించిన విషయాలలో, ముఖ్యంగా గవర్నమెంట్ సంబంధించిన పనులలో వేగము, ఉత్సాహము. గురువులు పెద్దలు ఆశీర్వచనాలు, ఉన్నత విద్య కొరకు విదేశీ ప్రయాణాలకి కొంత అవకాశములు. వారం మధ్యలో ఆర్థిక సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి, ముఖ్యంగా విదేశాలలో ఉండే తోబుట్టువులు, స్నేహితులు సహకారం మరియు బహుమానాల రూపంలో

### సింహరాశి

మఖ 1,2,3,4 పాదములు - పుబ్బ 1,2,3,4 పాదములు
ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలో మాటలు విషయంల కుటుంబ వ్యవహారాలలో, గృహ వాతావరణంలో కుటుంబ సభ్యులతో, ఆర్థిక అంశాలలో తగిన విధంగా ఆచితూచి వ్యవహరించాలి. ఆకస్మిక చికాకులు ఇబ్బంది పెట్టే విధానం. అనవసరమైన ఖర్చు. కుటుంబ సభ్యుల యొక్క ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. వారము మధ్యలో వృత్తికి సంబంధించిన విషయాలలో ప్రయాణాలకు అవకాశం. బాధ్యతలు పెరుగుతాయి. అనవసర విమర్శలకు దూరంగా ఉండాలి. వారం చివరిలో సహకార లబ్ధి, ఆశించిన ఫలితాలు పొందుతారు ఆర్థిక విషయాలు అనుకూలం, ఎంతగానో ఎదురు చూస్తున్న విషయాలలో దూర ప్రదేశము నుంచి ఆసక్తికరమైన సమాచారాన్ని అందుకుంటారు. ముఖ్యంగా శ్రమ అధికంగా ఉంటుంది, ఒత్తిడి, బంధు వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి. అలవాట్లకి కూడ దూరం మంచిది.

### కన్యారాశి

ఉత్తర 2,3,4 పాదములు - హస్త 1,2,3,4 పాదములు
చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలో ముఖ్యమైన విషయాలలో ఆలస్యాలు ఆటంకాలు, ఆరోగ్య విషయంలో శ్రద్ధ, ప్రయాణాలలో చికాకులు, అనవసరమైన వ్యయాలు, ఆశించిన అంశాలలో చాలా సామాన్య ఫలితాలు ఇస్తాయి. కుటుంబ వాతావరణంలో ఆనందాన్ని కలిగిస్తుంది. దూర ప్రదేశాల నుంచి సమాచారాలు కొంత ఆనందాన్ని ఇస్తాయి. పౌరుషం పెరుగుతుంది, కంటి ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి, వృత్తికి సంబంధించిన విషయాలలో, భాగస్వామ్య వ్యవహారాలలో ఉన్నత స్థాయి వ్యక్తుల యొక్క సహకారాన్ని ఆశిస్తారు. వారం మధ్యలో దూర ప్రయాణానికి, ఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేసే వారికి విదేశీ అవకాశా ములు. వారం చివరిలో ఆర్థికపరమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. మరిన్ని మంచి ఫలితాల కొరకు లలితా దేవిని ప్రార్థించట మేలు.

### తులారాశి

చిత్త 3,4 పాదములు - స్వాతి 1.2.3.4 పాదములు
విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో చంద్రసంచారం, పరిశీలించగా అనవసరమైన ఖర్చులకి దూరంగా ఉండాలి, ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం, ఆరోగ్యము తగిన శ్రద్ధ అయితే చంద్రుని ప్రభావం వల్ల సంఘంలో గుర్తింపు గౌరవం, చాలాకాలంగా ఎదురుచూస్తున్న ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉంటాయి, విదేశీ వ్యవహారాలకు సంబంధించిన విషయాలలో ధన రాబడి, వారం మధ్యలో తండ్రి ఆరోగ్యం, ఆకస్మిక విషయాలు, విదేశీ వ్యవహారాలు, ఉన్నత విద్య, వ్యాపార వ్యవహారాలు కొంత ఆందోళనను, అశాంతిని కలిగిస్తాయి. నిరాసానిస్పృహాలను అధిగమించాలి, మానసిక ప్రశాంతతను పెంపొందించుకునేందుకు యోగా మెడిటేషన్ చేయాలి. ఆధ్యాత్మిక పెరుగుతుంది, అశాంతిని అదిగమిస్తారు, దైవచింతన సంకల్పబలంతో అనుకున్నది సాధిస్తారు. మంచి ఫలితాలు కొరకు దుర్గా దేవి ఆరాధన మంచిది.

### వృశ్చిక రాశి

విశాఖ 4వ పాదము - అనురాధ 1,2,3,4 పాదములు
జ్యేష్ఠ 1.2.3.4 పాదములు

వారం ప్రారంభంలో ఆశించిన పనులలో విజయం, ఆర్థిక లాభం, ఆగుతూ వస్తున్న అనేకమైన పనులు ముందుకు వెళతాయి. సంఘంలో గుర్తింపు గౌరవం, మిత్రుల సహకారం, పేరు ప్రఖ్యాతలు పెరుగుతాయి. రోగ నిరోధక శక్తి, శత్రు రోగ రుణాల మీద విజయాన్ని సాధిస్తారు. ఉన్నత స్థాయి వ్యక్తులతో ఆశించిన పనుల జరగడానికి సూచనలు. అనవసరమైన ఖర్చులు నియంత్రించుకో గలుగుతారు. ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతారు. మీ మీద మీకు నమ్మకం, స్థిరమైన అభిప్రాయాలు. మధ్యలో వ్యాపార విస్తరణ స్నేహ సంబంధాలు బలపడతాయి, నూతన పరిచయాలు విందు వినోదాలు, భాగస్వామ్య వ్యవహారాలలో పెట్టుబడులకి ఆలోచనలు, జీవిత భాగస్వామితో నూతన ప్రదేశాలకి వెళ్ళడానికి అవకాశాలు. మరిన్ని మంచి ఫలితములు కొరకు సూర్యనారాయణస్వామి ఆరాధన మంచిది.

### ధనస్సు రాశి

మూలా 1,2,3,4 పాదములు -
పూర్వాషాఢ 1.2.3.4 పాదములు - ఉత్తరాషాఢ 1వ పాదము

వారం ప్రారంభంలో వృత్తి సంబంధమైన విషయాలలో అధిక శ్రమతో ముందుకు వెళతారు. నూతన వృత్తులకు ప్రయత్నం చేసే వారికి మంచి అవకాశాలు. గౌరవం బాధ్యతలు పెరుగుతాయి. ఉన్నత స్థాయి వ్యక్తులతో మాటామంతి. ఆలోచనలు ఫలిస్తాయి, సంతానమునకు అభివృద్ధి, ఆర్థిక విషయాల కోసం ఎక్కువ ఆలోచనలు చేస్తారు. రుణాలు చెల్లిస్తారు, ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది, శత్రువుల మీద విజయం సాధిస్తారు. కోర్టు వ్యవహారాలు, ఆర్థిక విషయాలు, పోటీలు అనుకూలం, వృత్తిని పుణ్యాలను పెంచుకుంటారు. తగిన గుర్తింపు గౌరవం. భాగస్వామి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మైత్రి బంధాలు బలపడతాయి.కంటి ఆరోగ్యం లో శ్రద్ధ తీసుకోవాలి, పయాణాలకు అవకాశం. వృత్తిపరంగా అనవసర వ్యక్తుల జోక్యం చికాకును సృష్టిస్తుంది.ఫలితాలు కొరకు విష్ణు సహస్రనామ పారాయణ మంచిది.

### మకరరాశి

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు - శ్రవణం 1,2,3,4 పాదములు
ధనిష్ఠ 1,2 పాదములు

వారం ప్రారంభంలో చంద్రసంచారం, ఫలితా అంశాలు గమనించగా తండ్రి ఆరోగ్యశ్రద్ధ తీసుకుంటారు, పెద్దలతో ఉన్నత స్థాయి వ్యక్తులతో విభేదాలకు దూరంగా ఉండాలి. గవర్నమెంట్ పనులలో ఉన్నత స్థాయి అధికారులు రాజకీయ నాయకుల సహకారాన్ని కోరుకుంటారు. ఉన్నత విద్య కొరకు విదేశీయానానికి శ్రమ చేస్తారు. ప్రశాంతత తక్కువ, విద్యార్థులు విద్య మీద దృష్టిని కేటాయించాలి. గృహ వాహన రిపేర్ల కొరకు శ్రద్ధ. వారం మధ్యలో పందెములు, బెట్టింగులు మొదలైన వాటికి దూరంగా ఉండాలి. జ్ఞాపక శక్తి తగ్గుతుంది, వృత్తిపరంగా అనవసర వ్యక్తుల జోక్యం చికాకును సృష్టిస్తుంది. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. మరిన్ని మంచి ఫలితాలు సత్యనారాయణ స్వామి ఆరాధన మంచిది.
వృత్తిపరమైన విషయాల అభివృద్ధి, మరిన్ని మంచి ఫలితాల కొరకు శివాలయ సందర్శన మంచిది.

### కుంభ రాశి

ధనిష్ఠ 3.4 పాదములు - శతభిషం 1.2.3.4 పాదములు
పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా వ్యక్తిగత ఆరోగ్య విషయంలో, అధిక ఖర్చులు, ఆకస్మిక ప్రయాణాలు, వృత్తిపరమైన చికాకులు, వారసత్వ ఆస్తుల గురించి చర్చలు, ముఖ్యముగా కుటుంబ వ్యవహారాలు ఊహించని ఇబ్బందులను పెంచుతాయి. తలనొప్పి, కంటికి సంబంధించిన అనారోగ్యాలు, నిర్లక్ష్యం చేయరాదు. దగ్గర ప్రయాణాలకు అవకాశం, ముఖ్య వ్యవహారాలలో శక్తి సామర్థ్యాలను పెంచుకుంటూ ముందుకు వెళ్ళడానికి కృషి చేస్తారు. వారం మధ్యలో డ్రైవింగ్ చేసేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, వాహనమునకు సంబంధించిన ఇబ్బందులు, అధికం. గృహ వాతావరణం అసౌకర్యం, ప్రశాంతత తక్కువగా ఉంటుంది. వృత్తిపరమైన విషయాలలో ముఖ్యంగా సమయాలు అనవసర గందరగోళం. ఆరోగ్య ఆహార శ్రద్ధ చాలా అవసరం.

### మీన రాశి

పూర్వాభాద్ర 4వ పాదము -
ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు - రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా వ్యాపార వ్యవహారములలో, స్నేహ సంబంధాలలో తగిన జాగ్రత్తలు అవసరం. జీవిత భాగస్వామితో అనవసర వాదనలకు దూరంగా ఉండాలి, ఆర్థిక విషయాలలో ఆటంకాలు, వాగ్దానాలు నిలుపుకోవడంలో ఇబ్బందులు, అనవసర ఖర్చులు కుటుంబ వ్యవహారాల్లో చికాకులను పెంచుతాయి. వారం మధ్యలో పౌరుషం పెరుగుతుంది నాయకత్వ లక్షణాల శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. వ్యక్తుల సహకారాన్ని పొందుతారు. నూతన గృహ వాహనములకు, రుణముల కొరకు ప్రయత్నాలు చేస్తారు. వారాంతంలోకుటుంబ స్త్రీల సహకారాన్ని పొందుతారు.విందు వినోదాల్లో పాల్గొంటారు, మానసిక ప్రశాంతత, పూర్వ రుణములు చెల్లిస్తారు. లాభపరమైన ఆలోచనలు చేస్తారు. మంచి ఫలితాల కొరకు దత్తాత్రేయుని ఆరాధన మంచిది

నిర్వాహణ : స్వర్ణ కంకణ సన్మానిత, జ్యోతిష చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా. ఈడ్పుగంటి పద్మజారాణి
9849252852 - 7506976164 - padma.suryapaper@gmail.com



# కూటమి ప్రభుత్వంలో కక్ష సాధింపులు



### చిరు ఉద్యోగులను మంగంపేటలో తొలగించడం అన్యాయం – పార్లమెంటు సభ్యులు పి వి మిథున్ రెడ్డి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** : రాష్ట్రంలో ఉన్న అధికార కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులకు అనుకూలంగా పనిచేస్తున్నదని రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి అన్నారు. రైల్వే కోడూరు పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఆదివారం వైసిపి కార్యకర్తలు ,నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైసీపీ రాష్ట్ర నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ప్రజాదరణ ఓర్వలేక పార్టీకి సంబంధించిన నాయకులపై విపరీతంగా కక్ష సాధింపులతో పలు రకాల హింసాత్మకమైన కేసులను నమోదు చేసి పైశాచికంగా ఆనందిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో పలు రకాల చేయకూడని పనులు చేసి వాటిని వైసిపి వారిపై రుద్ది ఏదో ఒక నెపంతో కేసులను పెట్టి జైల్లోకి పంపడం తప్ప అభివృద్ధి అనేది పూర్తిగా కూటమి ప్రభుత్వం మరిచిపోయిందని అన్నారు. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో మంగంపేటలో పనిచేస్తున్న చిరు ఉద్యోగులను కక్ష గట్టుకుని వందలాది మందిని తీసివేసి వారి కడుపులు కొట్టి పరిపాలన చేస్తున్నదని అన్నారు. ఇందులో పనిచేస్తున్న కార్మికులందరూ కోర్టుకు వెళ్లిన వారికి ఎటువంటి భరోసా ఇవ్వకుండా ప్రభుత్వ హామీలను పూర్తిగా విస్మరించిందని అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధిలో ఎటువంటి విజయాన్ని సాధించకుండా కేవలం కాలయాపన చేస్తూ పరిపాలనకు శ్రీకారం చుడుతున్నారని అయితే ఉచిత హామీలను ఎన్నికలలో గుర్తించి ఎటువంటి హామీలను సరిగా అమలు చేయకుండా ఓటర్లను వెన్ను విరిచారని ఆయన కూటమి పర్వతంపై దుమ్మెత్తి పోశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ చేస్తున్న దురాగతాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం తెలుసుకోవాలని హెచ్చరించారు. వారి అనుకూలమైన పోలీసులను వెంటబెట్టుకుని బలవంతపు కేసులను పెట్టి ఇప్పటికే ఎంతోమంది వైసిపి ప్రముఖులను జైలు పాలు చేసిందని ఇది రాష్ట్ర ప్రజలకు తెలుసునని రానున్నది జగనన్న పాలనేనని వస్తే సినిమా ఎలా ఉంటుందో మేము కూడా చూపిస్తామని ఆయన ఉద్వేగంగా అన్నారు. పరిపాలనలో కక్ష సాధింపులు ఉండకూడదని తాము పరిపాలనలో ఉన్న ఎటువంటి కక్ష సాధింపులకు దిగలేదని అభివృద్ధిలో పోటీ పడ్డామని ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం నేతలు తెలుసుకోవాలని మిథున్ రెడ్డి హితవు పలికారు. అదేవిధంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని వైసిపి కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ వారి సేవకు పాత్రుడనై ఉంటానని, ఆయన కార్యకర్తలకు నిండు భరోసా గుప్పించారు. అనంతరం రైల్వే కోడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న నూతనంగా నిర్మిస్తున్న రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జిని పరిశీలించిన వేగవంతంగా పూర్తి ఆదేశించారు. చివరగా మండలంలోని సూరపు రాజు పల్లె గ్రామంలో వైసీపీకి చెందిన కొంతమంది కార్యకర్తల నివాసాలకు వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, అన్నమయ్య జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు యలగచర్ల శివప్రసాద్ రెడ్డి, కోడూరు ఉపసర్పంచ్ తోట శివ సాయి, మైనార్టీ నాయకులు వైయస్ అన్వర్ భాష, కరిముల్లా, కవు రెడ్డి సిద్దయ్య, రాఘవ రాజుపురం ధ్వజారెడ్డి యువజన సంఘం సుదర్శన్ రాజు, సుబ్బరామరాజు, సలీం, ఆర్ వి రమణ, కొప్పల శంకరయ్య బూంపల్లి నాగరాజు, ఆంజనేయులు, గౌతమ్ రెడ్డి రమణారెడ్డి రాజారెడ్డి సర్పంచులు ఆనాల చెంగల్ రెడ్డి, నాయని హరికృష్ణ రెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్య రాజు, దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్ రామకృష్ణ శెట్టిగుంట షఫీ అనంతరాజుపేట షఫీ, కోడూరు మస్తాన్ నందా బాల, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునిశెట్టి రమేష్, మేడా వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం,నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాం

### – ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి రూరల్ మండలం,కోళ్లబైలు పంచాయతీ నందు వైయస్ జగన్ కాలనీ,బాబు కాలనీ,అమ్మచెరువుమిట్ట నందు ఆదివారం దాదాపు 3 లక్షల 50 వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను నేరుగా వారి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎస్.ఆర్.షంషీర్,బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,రాటకొండ శ్రీనివాసులు నాయుడు, డి.రమేష్ రెడ్డి,రెడ్డి రాయల్స్,చల్లా చలపతి,మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం మదనపల్లి పట్టణం నందు వివాహాది శుభకార్యాలలో పాల్గొన్న మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కోళ్లబైలు పంచాయతీ నందు దాదాపు 5000 మంది ప్రజలు నివసిస్తున్నారన్నారు.ఇక్కడ ఒక సీసీ రోడ్డు అభివృద్ధిగాని చేయని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైఎస్సార్సీపి ప్రభుత్వమని విమర్శించారు.ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరంలోనే 1 కోటి 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డును మంజూరు చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుదేనన్నారు.ప్రజల సంక్షేమం,నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు. ముమ్మందు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

# సైబర్ మోసగాళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్** : జిల్లా ప్రజలు సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారి వలలో పడవద్దని జిల్లా ఎస్పీ.వి.విద్యాసాగర్ నాయుడు హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు వివిధ మార్గాల ద్వారా ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, ఈ విషయంలో అందరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. సైబర్ మోసాల బారిన పడకుండా ఉండటానికి ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్పీ వివరించారు. ముఖ్యంగా, గుర్తు తెలియని నంబర్ల నుండి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఏపీకె ఫైల్స్, జీమెయిల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి. లాటరీ తగిలిందని, బహుమతులు వచ్చాయని చెప్పే మోసపూరిత సందేశాలను నమ్మవద్దని కోరారు. అలాగే, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ లావాదేవీలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, సురక్షితమైన వెబ్‌సైట్‌లను మాత్రమే ఉపయోగించాలని ఎస్పీ నొక్కి చెప్పారు. అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దని, తెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవద్దని సూచించారు. ఏదైనా సైబర్ మోసం జరిగినట్లు అనుమానం వస్తే, వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని ఆయన ప్రజలను కోరారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి పోలీసులుఅనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,ఈకార్యక్రమాలనుప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలందరూఅప్రమత్తంగాఉండిసైబర్ మోసాలను నివారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన...



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు సమీపంలో శ్రీ వెంకట పద్మావతి ఆసుపత్రి వద్ద డాక్టర్‌పూల తారక రామ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరానికి స్థానిక ప్రజలు విశేష స్పందన లభించింది.ఆరోగ్యంపై అవగాహన పెంచే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో సుమారుగా 200 మందికిపైగాఉచితరక్తపరీక్షలుచేసి అనంతరం వారికి అవసరమైన మందు మాత్రలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ పూల తారక రామ్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్య దృష్టితో ఉచిత వైద్య శిబిరమున ఏర్పాటు చేశామని ఇది ప్రజాసేవగా భావించవచ్చని ప్రతి ఒక్కరూ ఆరోగ్య రిత్యా తగుజాగ్రత్తలుతీసుకోవాలని,మన పరిసరాలు కూడా శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉంటుందని అనారోగ్యానికి గురవ కుండా సకాలంలో తగినచర్యలుతీసుకొని ఉండాలని తెలిపారు. కార్యక్రమంలోఆసుపత్రిసిబ్బంది మంజునాథ్ ల్యాబ్ టెక్నీషియన్, చేతన్, జగడం అనిల్, హర్ష, ఆకాష్, రాహుల్ పాల్గొన్నారు.

# యువతను అన్నివిధాలా మోసం చేసిన కూటమి సర్కార్

### – నేడు జరిగే యువత పోరును జయప్రదం చేయండి – వైకాపా రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ ఎస్.కే ఇర్ఫాన్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంగా ఉద్యోగాలు,ఉపాధి,నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను మోసం చేసిన వైనాన్ని ఖండిస్తూ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.యస్.జగ న్మోహన్ రెడ్డి ఆదేశానుసారం యువజన విభాగం ఆధ్వర్యంలో 23వ తేదీ అనగా నేడు జిల్లా కలెక్టరేట్ కార్యాల యం, రాయచోటి నందు చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైకాపా రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ ఎస్.కే ఇర్ఫాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన నిరుద్యోగ భృతి ఇవ్వకుండా, ఉద్యోగాల భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో కూటమి సర్కార్ చెలగాటమాడు తోందన్నారు.ఇందుకు నిరసనగా పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి,అనంతరం జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం అందజేయడం జరుగుతుం దన్నారు.కావున ఈ యువత పోరు నిరసన కార్యక్రమానికి యువకులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు మరియు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ శ్రేణులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**విలేఖరులు కావలెను**

**18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.**

**నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.**

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్**

**8897594213, 9515583664**